


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

04 మే 2025 పేజీలు : 08




### ఉదయగిరి నియోజకవర్గానికి..

# మంత్రి వరాల జల్లు

- వైద్య ఆరోగ్య అభివృద్ధికి పెద్దపీట
- ఉదయగిరికి 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి కృషి
- మంత్రి సత్య కుమార్ యాదవ్




**వింజమూరు, మేజర్‌న్యూస్ :**

కూటమి ప్రభుత్వం గత పది నెలలుగా వైద్య ఆరోగ్య రంగంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టినట్లుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. శనివారం వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో 5 పడకల డయాలసిస్ సెంటర్‌ను మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా డయాలసిస్‌కు అవసరమైన రూ.10 లక్షలు విలువైన జనరేటర్‌ను ప్రారంభించారు. తరువాత రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన డయాలసిస్ సిస్టంను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. అత్యంత వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గం తన సొంత నియోజకవర్గం -మిగతా 2లో

### కోన బ్రహ్మోత్సవ ఏర్పాట్లను

# పర్యవేక్షించిన మంత్రి ఆనం



**రాపూరు, మేజర్‌న్యూస్ :**

సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ.. ప్రతిఒక్కరూ సంతృప్తి చెందేలా పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి అధికారులకు, ఫెస్టివల్ కమిటీ సభ్యులకు -మిగతా 2లో

### విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే

# చర్యలు తప్పవు

### కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తప్పనిసరి అని కమిషనర్ వైఓ నందన్ శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులను హెచ్చరించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ శనివారం స్థానిక 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్డు, అరుంధతి పాలెం, థమ్స్ అప్ గోడామ్స్ తదితర ప్రాంతాలలో అధికారులతో కలిసి పర్యటించారు. డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ ఆశించిన స్థాయిలో లేదని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు చార్జ్ మెమోలు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో థమ్సఅప్ గోడౌన్ -మిగతా 2లో

# అరాచకం పరాకాష్టకు చేరింది

**నో స్కీమ్స్.. ఓన్లీ స్కామ్**

- సంపద సృష్టి పేరుతో స్కాంలు చేస్తున్నారు
- వెంకటగిరి వైసీపీ ఇంచార్జ్ రాంకుమార్ రెడ్డి ఆరోపణ

8లో..

### ప్రపంచ కప్ బేస్‌బాల్ పోటీలకు

# నెల్లూరు వాసి హేమలత

### 'అల్లీపురం' అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఓ గ్రామానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. నెల్లూరు రూరల్ మండలం అల్లిపురం గ్రామానికి చెందిన పల్లికొండ హేమలత టీం అంతర్జాతీయ స్థాయిలో జరిగిన బేస్‌బాల్ పోటీల్లో అద్భుతంగా రాణించడంతో ఈ గుర్తింపు, గౌరవం దక్కింది. అంతేకాకుండా తొలిసారి ప్రపంచ కప్ పోటీలకు భారత్ మహిళ బేస్‌బాల్ టీం అర్హత సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా బేస్‌బాల్ క్రీడాకారిణి హేమలత నివాసం వద్ద స్థానికులు శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ అభినందన సభలో కేక్ కట్ చేసి ఆమెకు పలువురు దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తన కోచ్ అయిన ఆంధ్రప్రదేశ్ బేస్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. హేమలత క్రీడల్లో ఎంతో ప్రతిభ కనపరుస్తుందని, జాతీయస్థాయి క్రీడల్లో దాదాపు 20 పోటీల్లో పాల్గొని విజయం సాధించి 15 మెడల్స్ దాకా సాధించిందని తెలియజేశారు. 2025 అంతర్జాతీయ స్థాయి ఏషియన్ కప్ టోర్నమెంట్ బ్యాంకాక్, థాయిలాండ్‌లో నిర్వహించగా హేమలత టీం రెండవ స్థానాన్ని కైవసం చేసుకొని సిల్వర్ మెడల్ -మిగతా 2లో

# గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు తీసుకోవాలి

- డీసీపల్లిలో పొగాకు కొనుగోళ్ల పరిశీలన
- అధికారులు, రైతులతో చర్చించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** లక్షలు ఖర్చు చేసి పండించిన పొగాకు పంటకు సరైన ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకున్నామని, గిట్టుబాటు ధర లేకుంటే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా రైతులకు గిట్టుబాటు ధర అందించేలా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండలం డీసీపల్లిలోని పొగాకు వేలం కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పొగాకు బోర్డు వేలం కేంద్రం నిర్వహణాధికారి రాజశేఖర్, పొగాకు రైతులతో ఆయన గిట్టుబాటు ధరలు, సమస్యలపై చర్చించారు. పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించి వేలం కేంద్రం నిర్వహణాధికారికి వినతిపత్రం అందచేశారు. రైతులకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ.. డీసీపల్లి పొగాకు బోర్డు వేలం కేంద్రం పరిధిలో జిల్లాలోని 16 మండలాలకు చెందిన సుమారు 2200 మంది రైతులు తమ పొగాకు ఉత్పత్తులను విక్రయించుకునేందుకు వస్తుంటారన్నారు. ఈ ఏడాది పొగాకు మార్కెట్ ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. రైతులకు సాగు వ్యయం, కూలి ఖర్చులు పెరగడంతో వారు అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి పొగాకు పంటను సాగు చేశారని పేర్కొన్నారు. వేలం కేంద్రానికి తీసుకొచ్చిన సమయంలో రైతులకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో వారు తీవ్రంగా నష్టపోతున్నారని, ధరలు ఇలాగే కొనసాగితే ప్రతి రైతుకు రూ.4 లక్షల నుంచి రూ.5లక్షల వరకు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజక వర్గంలో రైతులు పొగాకు పంటను నమ్ముకునే జీవిస్తున్నారని, వారికి ఇలాంటి ధరలు లభించ డంతో తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నా రని పేర్కొన్నారు. పొగాకు వేలం సీజన్ మూడు నెలలు ఉన్న తరుణంలో కూటమి ప్రభుత్వం ఆవిధంగా చర్యలు తీసుకుని, 2200 మంది రైతులకు ఆదుకోవాలని, పొగాకుతో పాటు వరికి కూడా గిట్టుబాటు ధర లభించక వాటిని పండించిన రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతారని, కూటమి ప్రభుత్వం రాజధాని నిర్మాణం వైపు చూపిస్తున్న శ్రద్ధ రైతులపై కూడా చూపి 10 రోజుల్లో ఆశాజనకంగా పొగాకు రైతులకు ధరలు వచ్చే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని పేర్కొన్నారు.

## కోనలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి ఆనం

(మొదటి పేజీ తరువాయి)

దిశా నిర్దేశం చేశారు. ఈనెల 8 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, ఫెస్టివల్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలన్నారు. గతంలో లేనివిధంగా ఈ బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవ, కళ్యాణోత్సవం నిర్వహించే రోజుల్లో భక్తులకు ఉచితంగా స్వామివారి లడ్డూ ప్రసాదం పంపిణీకి శ్రీకారం చుడుతున్నామన్నారు. వేసవి దృష్ట్యా భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూలైన్లలో వాటర్ బాటిల్స్, మజ్జిగ, చంటి బిడ్డలకు పాలు, బిస్కెట్లు అందించాలని, అలాగే భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు, హెడ్ కౌంటు మిషన్, 24 గంటలు పని చేసేలా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. శాంతి భద్రతలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన పోలీసు సిబ్బందిని నియమించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని, దేవాదాయ, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మున్సిపల్, ఆర్అండ్‌బి, మెడికల్ అండ్ హెల్త్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఫెస్టివల్ కమిటీ సభ్యులు ఈ పదవులను హోదాగా భావించకుండా భక్తులకు సేవ చేసేందుకు వచ్చిన బాధ్యతగా భావించి పనిచేయాలన్నారు. సామాన్య భక్తులను స్నేహపూర్వకంగా గౌరవిస్తూ, వారికి సంతృప్తికరంగా స్వామి దర్శనం చేయించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు, ఫెస్టివల్ కమిటీ సభ్యులు పని చేయాలన్నారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గానికి మంత్రి వరాల జల్లు

(మొదటి పేజీ తరువాయి)



లాంటిదన్నారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహచర్యంలో ఉదయగిరితో ప్రత్యేక అనుబంధం నెలకొందన్నారు. ప్రధాన మంత్రి నేషనల్ డయాలసిస్ పథకం కింద గత ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో కేవలం 21 ఏర్పాటు చేస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పది నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 18 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. అందులో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 3 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్రంలో డయాలసిస్ రోగులు పెరుగుతున్న వైనంపై శాస్త్రీయంగా పరిశోధించామని, కేవలం గత ప్రభుత్వంలో నాణ్యత లేని మద్యం తాగటం వల్లనే కిడ్నీ కేసులు విపరీతంగా పెరిగినట్లుగా గమనించామన్నారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యంతో చెలగాటమాడటంతో కొన్ని వేల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి రోడ్డున పడ్డాయన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం నాణ్యమైన, మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.4200 కోట్ల నిధులను వ్యయం చేస్తున్నామన్నారు. అదేవిధంగా స్టెమి కార్యక్రమం ద్వారా దాదాపు 2800 మంది ప్రాణాలు కాపాడామన్నారు. గుండెపోటుకు గురైన వారికి గోల్డెన్ అవర్‌లో అందించేందుకు 45 వేలు ఖరీదు చేసే ఇంజక్షన్లను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా 4.10 కోట్ల మందికి ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటి వరకు 3 కోట్ల మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. వివిధ రకాల క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించినట్లయితే ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకోసమే ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లు పెట్టేందుకు నిర్ణయించామన్నారు. అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గంలో పీపీపీ పద్ధతిలో 100 నుండి 200 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించేందుకు అనుమతిస్తున్నామన్నారు.

ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించే ఏకైక ప్రభుత్వం తమదన్నారు. ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి శాఖలో ఎన్నో విధాల మార్పులు తెచ్చారన్నారు. ముఖ్యంగా కార్డియాక్ అరెస్టు అయిన వారి విషయంలో 45వేలు ఖరీదు చేసే ఇంజక్షన్లను ప్రభుత్వ వైద్యశాలల్లో అందుబాటులో ఉంచి ఉచితంగా అందజేయడం గొప్ప విషయమన్నారు. అలాగే నియోజకవర్గం లోని 83 విలేజ్ క్లినిక్లలో పనిచేసే సిబ్బంది అలసత్వం వీడి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు చంచల బాబుయాదవ్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, డీసీహెచ్ఎస్ మునుస్వామి, ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మేకపాటి శాంతికుమారి, మన్నేటి వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య, మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వహ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, అంకనపల్లి ఓబుల్ రెడ్డి, గూడా నర్సారెడ్డి, గణపవరం సుదర్శన్ రెడ్డి, వని పెంట వెంకటసుబ్బారెడ్డి, ఆనంగి రమణయ్య, ఎంపీటీసీ భవాని, వనిపెంట హైమావతి, సాధం మౌనిక, వైద్యశాల కమిటీ సభ్యులు సంపూర్ణమ్మ, జయలక్ష్మి, ఎమ్మెస్ నాయుడు, బిజెపి అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు భరత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పులిచెర్ల వెంకట నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు దేగ మధు, జనసేన బండారు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వెలుగోటి సురేష్, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచకప్ బేస్‌బాల్ పోటీలకు నెల్లూరువాసి హేమలత

(మొదటి పేజీ తరువాయి)



సాధించిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీలలో అద్భుతంగా రాణించడంతో మొట్టమొదటి సారి వరల్డ్‌కప్ పోటీలకు భారత్ బేస్‌బాల్ మహిళా జట్టు అర్హత సాధించి యావత్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచిందని, ఈ మేరకు అక్టోబర్‌లో చైనా దేశంలో జరగనున్న వరల్డ్ కప్ టోర్నమెంట్స్‌లో భారత్ బేస్బాల్ మహిళా జుట్టుకు హేమలత ఎంపిక కావడం తనకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు. అనంతరం బేస్‌బాల్ క్రీడా కుసుమం హేమలత మాట్లాడుతూ.. తాను పాఠశాల దశలో తన పీఈటీ సార్.. ప్రోత్సాహం వల్ల ఈ బేస్‌బాల్ క్రీడపై మక్కువ పెరిగిందని, ఈ విషయం తమ తల్లిదండ్రులకు తెలపగా, వారు నన్ను ఎంతో ప్రోత్సహించారని ఆమె తెలియజేశారు. అంతేకాకుండా తాను తన చిన్నతనం నుంచి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలలో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొని అనేక బహుమతులు, అవార్డులు సాధించానని తెలిపారు. తనకు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదురైనా.. కుంగిపోకుండ ధైర్యంగా ముందుకు సాగుతూ, అటు జీవితంలో ఇటు బేస్‌బాల్ పోటీలలో పోరాడి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని దేశానికి, రాష్ట్రానికి మంచిపేరు తీసుకు వస్తానని తెలియజేశారు. తనకి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థికంగా చేయూతనిస్తే మరెన్నో విజయాలు సాధించి.. మన దేశానికి మంచి పేరు తీసుకువస్తానని ఈ సందర్భంగా హేమలత తెలిపారు. తాను ప్రపంచ కప్ బేస్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని, తనకి అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

సమీపంలోని స్థానికులు అందజేసిన వినతిపై విచారించిన కమిషనర్ జనావాసాల మధ్య ఉన్న పశువుల కొట్టంతో ప్రజలు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను గమనించారు. పశువుల శాలను జనావాసాల మధ్య నుంచి వెంటనే తరలించాలని సంబంధిత యజమానులను కమిషనర్ ఆదేశించారు. ఈ మేరకు పశువుల యజమానులకు నోటీసులు జారీ చేసి వారి నుంచి తరలింపుకు అంగీకార పత్రాన్ని తీసుకున్నారు. బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి హెచ్చరించాలని, ఫ్లోర్ పాయింట్ల వద్ద చెత్త వేసే వారికి జరిమానాలు విధించాలని కమిష నర్ ఆదేశించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే తడి, పొడి చెత్తను విడివిడిగా అందించాలని కమిషనర్ సూచిం చారు. అదేవిధంగా నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నా మని, ప్రతి ఒక్కరు తమ స్థలాల చుట్టూ ప్రహరీ నిర్మాణం, గేటు ఏర్పా టు, తగిన రక్షణ చర్యలను తీసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు దోహదపడాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మద్దినేని మస్తానమ్మ, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఏఈ రమణారెడ్డి, పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం కోడూరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో ఇందుకూరుపేట సిడిపిఓ ఎం.రాజ్యలక్ష్మి శనివారం తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కోడూరు అంగన్వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి కార్యకర్తకు పలు సూచనలు ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇందుకూరుపేట ప్రాజెక్టు పరిధిలో వెంకటాచలం ముత్తుకూరు మండలాల క్రింద 246 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు కేంద్రాల నిర్వహణ తనిఖీలో భాగంగా పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. గర్భవతులు బాలింతల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించినట్లు తెలిపారు. చిన్నారుల బరువు ఎత్తులను 1 తేదీ నుంచి 10వ తేదీ వరకు కొలతలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోడూరు సౌతాములూరు కేంద్రాలను ప్రత్యేకంగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ విషయమై సెంట్రల్ టీం పర్యవేక్షణ



ఉంటుందన్నారు. తాను ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షిస్తూ వాటిని సక్రమంగా నడిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి సత్య ప్రసాద్‌ని కలిసిన ఆలయ కమిటీ సభ్యులు



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అలగాని సత్యప్రసాద్. నెల్లూరు జిల్లాలోని పలు వైద్యశాలలో డయాలసిస్ సెంటర్స్‌ను ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం కావలి పట్టణంలోని రైల్వే రోడ్‌లో బిజెపి నాయకులతో కలిసి పర్యటించారు. అనంతరం స్థానిక బిపిఎస్ సెంటర్లో తేనెటి విందు స్వీకరిస్తూ కొంతసేపు బిజెపి నాయకులతో మాట్లాడారు. అలాగే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ శాశ్వత గౌరవ అధ్యక్షులు కందుకూరి వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయ పున ప్రతిష్ట కుంబాభిషేకం ఆహ్వాన పత్రికను అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ పాత్రికేయులైన ఓలేటి నాగేశ్వరరావు మంత్రి తో మాట్లాడుతూ.. ఆలయ కమిటీ శాశ్వత గౌరవ అధ్యక్షులు కందుకూరి వెంకట సత్యనారాయణ కోటి రూపాయల విరాళాన్ని అందించడం గురించి మంత్రికి వివరిచారు. అనంతరం మంత్రి స్పందించి.. వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు ఉన్నారు.

# పూడిక తీత పనులను క్రమం తప్పకుండా చేపట్టండి

## కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో మేజర్, మైనర్ డ్రైన్ కాలువలలో పూడికతీత పనులను, సిల్ట్ ఎత్తివేత చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం, పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ సూచనల మేరకు డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న కాలువలు, పెద్ద కాలువలు మొత్తం డీసిల్టేషన్ పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, అవసరమైన డ్రైను కాలువల్లో గ్యాంగ్ వర్క్ చేపట్టి కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేయాలని తెలిపారు.గత కొన్నేళ్ల నుంచి పేరుకుపోయిన సిల్ట్‌ను మిషన్ల సహాయంతో తొలగించడంతో దోమల ఎదుగుదలకు అవకాశం లేకుండా పోయిందని, వాటి పూర్తి నిర్మూలనకు పూడికతీత పనులు ఉపయుక్తమవుతాయని కమిషనర్ తెలిపారు. 24 గంటల్లో గార్బేజిల నుంచి చెత్తను సేకరించే విధంగా ప్రణాళికలు రూపొందించుకుని, ఇంటింటి చెత్త సేకరణలో తప్పనిసరిగా తడి, పొడి చెత్తను విడిగా సేకరించేలా పారిశుద్ధ సిబ్బందిని క్రమం



తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులతో పాటు ఇంటింటి చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు తీసుకొని విషయంలో నగర ప్రజలకు అవగాహన కల్పించి కనెక్షన్లు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని వ్యాపారాలకు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి అని, సచివాలయాల వారిగా సంబంధిత శానిటేషన్ కార్యదర్శులు వ్యాపారస్తులంతా ట్రేడ్ లైసెన్సులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, ఈఈలు రహంతు జానీ, శ్రీనివాసులు, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.



# అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం

**కావలి, మేజర్‌న్యూస్ :** మే 18వ తేదీన శృంగేరి పీఠాధిపతుల చేతుల మీదుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగబోవు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను శనివారం అమ్మవారి దేవస్థానానికి నగదురూపైన వస్తురూపమైన దాతలు, విరాళలు అందించినవారికి, భక్తులకు ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది. ఈ ఆహ్వాన పత్రికలను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కోశాధికారి నల్లూరు రోశయ్య, దేవస్థానం ఉప కోశాధికారి అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో ఈ ఆహ్వాన పత్రికలను సుమారు 70 గృహాలను దర్శించి వారికి ఆహ్వాన పత్రికను ఇచ్చి ప్రేమపూర్వకంగా వారిని ఆహ్వానించడం జరిగిందని వివరించారు. కాబట్టి భక్తులు ఈ కార్యక్రమానికి హాజరై తీర్థ, ప్రసాదాలు తీసుకోవాలని వారు భక్తులను కోరారు.

# స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్‌ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం : జిల్లా జడ్జి శ్రీనివాస్

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కోర్టు యూనిట్‌లో ఉన్న నాలుగు సెకండ్ క్లాస్ స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 31 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా జడ్జి కోర్టుకు దరఖాస్తులు చేరేటట్లు పంపాలని కోరారు. గతంలో ఈ పోస్టుల దరఖాస్తులు దాఖలు చేసుకోవడానికి ఏప్రిల్ 1 2025 వ తేదీతో గడువు ముగిసింది. కానీ ఈ పోస్టులకు ఇద్దరే దరఖాస్తు చేసుకోవడంతో ఈనెల 31 వరకు దరఖాస్తు దాఖలు చేసుకోవటానికి గడువు పెంచినట్లు ఆ ప్రకటన లో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాలకు జిల్లా కోర్టు పాలన కార్యాలయంలో తెలుసుకోవచ్చు.

# బార్ ఎన్నికల ఓటర్ల జాబితాను సక్రమంగా ప్రకటించండి : న్యాయవాదుల ఐక్యవేదిక

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బార్ అసోసియేషన్‌కు జరగనున్న కార్యవర్గ ఎన్నికలకు సంబంధించిన న్యాయవాదుల ఓటర్ల జాబితాను బార్ అసోసియేషన్ హాల్ లోని నోటీసు బోర్డు లో సక్రమంగా ప్రకటించాలని నెల్లూరు న్యాయవాదుల ఐక్యవేదిక నాయకుడు, సీనియర్ న్యాయవాది, మాజీ అడిషనల్ పీపీ కుడుముల రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఓటర్ల ఫోన్ నెంబర్ లేకుండా ఓటర్ల జాబితాను ప్రకటించటం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారికంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ ప్రకటించిన ఓటర్ల జాబితాను తక్షణం నోటీస్ బోర్డులో ఉంచేట్టుగా బార్ ఎన్నికల అధికారి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# పిల్లల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధి నందు అందరూ బాగుండాలి. అందులో మనం ఉండాలనే లక్ష్యంతో పవర్ యూత్ స్వచ్ఛంధ సేవ సొసైటీ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా కుమార్ వందన కుమార్తె పావని సర్ కళ్యాణి పాప జన్మదినం సందర్భంగా బుజబుజ నెల్లూరు వద్ద ఉన్న చిల్డ్రన్స్ హోమ్ పేద పిల్లలకు కేక్ కటింగ్ నిర్వహించి. అనంతరం విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిల్లలకు అవసరమగు వాటర్ బాటిల్‌ని కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కోగిలి రమేష్ రాజు, సభ్యులు శ్రీకాంత్, సాయి, ధనలక్ష్మి, బాలాజీ, కేశవ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కొండా ప్రత్యూషకు అభినందనలు




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ఆర్యవైశ్య ప్రముఖులైన కొండ రమణాజీ కుమారుడు ప్రముఖ పురిటి బిడ్డల వైద్య నిపుణులు కొండా కళ్యాణ్ సతీమణి కొండా ప్రత్యూష ఎండ్రో క్రినాలజీ విభాగం నందు ఎండి కోర్సును పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు. వింజమూరు పట్టణంలో అనేక ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించి ఈ ప్రాంతంలోనే పేద మధ్య తరగతి వారికి వైద్య సేవలు అందించడంలో కుటుంబం ఎంతగానో పేరుపొందిందని అలాంటి కుటుంబంలో కొండా రమణాజీ కుటుంబ సభ్యులు కొండా కళ్యాణ్ ప్రత్యూషలు వైద్యరంగంలో ఉన్నత స్థాయికి ఎదగడంతో కొండా వెంకటేశ్వర్లు కొండా ప్రసాద్ కొండ శ్రీనివాసులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు

# కేంద్రం కుల గణన చేయాలని నిర్ణయించడం చారిత్రాత్మకం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ రోడ్లో ఉన్న గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు మద్దులూరి సుభాష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్యశాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వచ్చే జనగణనలో కులగనన చేయాలని నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలియజేశారు. ఇది చారిత్రాత్మకమైన నిర్ణయమని, బీసీ సంఘాల బీసీ ప్రజల మనోభావాలను ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం పట్ల దేశం మొత్తం హర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ,ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. 75 కోట్లు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండ్‌ను కేంద్రం గౌరవించినట్లుగా భావించాలి 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర ఎన్.మారేష్ మాట్లాడుతూ.. కులగనునకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం వలన రాబోయే రోజుల్లో బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం, విజయవాడ, మరియు తిరుపతి నగరాల్లో ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అనంతరం బీసీ యువజన విభాగ అధ్యక్షుడు మద్దులూరు సుభాష్ యాదవ్ మాట్లాడుతూ.. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో సమగ్రమైన అభివృద్ధి జరుగుతుందని, కుల గణన నిర్ణయం చారిత్రాత్మమైన అంశమని దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ఆంధ్రప్రదేశ్లో ఉన్న బీసీల పక్షాన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాసులు, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాషన్ బాబు, కంచర్ల హరీష్, కొడవలూరు రమేష్, చిలకపాటి శ్రవణ్, రాచురు మురళి, శివ, మాల్యాద్రి, శివ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్‌ని కలిసిన ఎమ్మార్పీఎస్ నేతలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్‌ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగలు సభా వేదికవద్ద మంత్రిని కలిసి వారికి పుష్ప గుచ్ఛం అందజేశారు అనంతరం శాలువాలతో సత్కారించారు. మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అమలులో కీలక భూమిక పోసించిన ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కృషి మరువరానిదని వారన్నారు. అదేవిదంగా ఉదయగిరి నియోజకవర్గంలో పేదలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వింజమూరుకి డయాలసిస్ సెంటర్‌ను తీసుకు రావడంలో కాకర్ల సురేష్ అసెంబ్లీలో తన గళాన్ని విప్పిన వెంటనే స్పందించి వింజమూరుకి కోటి 50లక్షల రూపాయలతో వింజమూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి డయాలసిస్ సెంటర్‌ను శాంక్షన్ చేసిన లివైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ని తీసుకు రావడంలో అత్యంత కీలక భూమిక పోషించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మంద సుజాత మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల ఇన్చార్జీలు గంగపట్ల సింహాద్రి మాదిగ, గోసాల సుధాకర్ మాదిగ, గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, నందిపోగు వెంగళరావు మాదిగ, మల్లెల తిరుమలేష్ మాదిగ, చెంచల రాకేష్ మాదిగ, కర్రా శ్యాముల్, బుదాల లక్ష్మణ్ మాదిగ బర్రె అర్జున్ మాదిగలు తదితరులు పోల్గొన్నారు.

# న్యాయశాఖ ఉద్యోగుల భవనాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి శ్రీనివాస్



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘ భవనాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు వై.రమేష్, ప్రధాన కార్యదర్శి పివి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయశాఖ ఉద్యోగుల సమస్యలను జిల్లా జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ.. సాధ్యమైనంత వరకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు సంబంధించిన వృత్తిపరమైన ఆర్థిక సమస్యలు ఉన్నపక్షంలో తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. వికలాంగ న్యాయశాఖ ఉద్యోగులు, పదవీ విరమణ కు దగ్గర్లో ఉన్న కోర్టు ఉద్యోగులకు వారు కోరుకున్న కోర్టుకు బదిలీ చేసే విషయాన్ని పరిశీలిస్తానని న్యాయమూర్తి హామీ ఇచ్చారు. మహిళా ఉద్యోగుల సెలవులకు సంబంధించిన విషయాలు తదితర సమస్యలను పరిష్కరిస్తానని జిల్లా జడ్జి తెలిపారు. కోర్టు భవనాలలో పనిచేయకుండా ఉన్న లిఫ్టును త్వరలో అందుబాటులోకి తెచ్చి న్యాయవాదులకు, కోర్టు ఉద్యోగులకు, కోర్టు వాయిదాలకు హాజరయ్యే ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తానని జిల్లా జడ్జి అన్నారు. జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘ భవనానికి కుర్చీలను ఉచితంగా ఇచ్చిన కరూర్ వైశ్య బ్యాంక్ అధికారులను ఈ సందర్భంగా జిల్లా జడ్జి సన్మానించారు. జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అభ్యర్థన మేరకు న్యాయశాఖ ఉద్యోగుల సంఘానికి భవనాన్ని కేటాయిస్తూ రాష్ట్ర హైకోర్టు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందని న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు పాలనాధికారి నాగరాణి, న్యాయశాఖ ఉద్యోగుల సంఘ నాయకులు కె.వెంకట సునీల్ ఎంవి శివకుమార్, కే.దీపక్, వి.వెంకటేశ్వర్లు, సురేంద్రబాబు, బి.దినేష్ కుమార్, ఎస్ శివయ్య, ఏ.మల్లికార్జున, దుర్గా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పరిచయం, లక్ష్యాలను నిర్ధారించుకోవడం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం గంగపట్నం సెక్టార్ నందలి నరసాపురం పంచాయతీలో కిషోరీ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు ఈ నెల2న పిల్లలు ఒకరినొకరు పరిచయం చేసుకోవడం, లక్ష్యాలను నిర్ధారించుకోవడం గురించి వివరించడం జరిగింది. మీ ఆరో తేదీ నుండి జరిగే కార్యక్రమాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల, మహిళా పోలీసు, అంగన్వాడి టీచర్లు, కిషోరి బాలలు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రంలో జన్మదిన వేడుకలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో కడనూతల వాస్తవ్యులు పైడి దివ్యచైతన్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదరణకేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ.. పైడి చైతన్య ఆదరణకేంద్రంనకు ఎన్నో సంవత్సరాల నుండి సేవలు అందజేస్తున్నారని వారి సతీమణి దివ్వచైతన్య జన్మదినం అనాథలమధ్య జరుపుకోవడం ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పైడి శ్రీ హర్ష కుటుంబ సభ్యులు తదితరులు పోల్గొన్నారు.

## చిత్రలేఖను ఊహాతీత జ్ఞానం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** చిత్రలేఖనం ఊహాతీతమైన జ్ఞానంగా భావించవచ్చని వింజమూరు గ్రంథాలయ శాఖ అధికారి జ్యోతి కొండయ్య తెలిపారు. శనివారం గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా నాలుగవ రోజు చిత్రలేఖనంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం అనగా సమాజంలో ఉన్న చారిత్రక సాంస్కృతిక సాంఘిక అంశాలను ఊహించి సమాజపరంగా చిత్రాన్ని చిత్రించి చూపడమే చిత్రలేఖనం ఈ చిత్రలేఖనం పలు రకాలుగా ఉంటాయి. చిత్రలేఖనంలో భావం కథసంజ్ఞ భావసారుభ్యత సమ్మిళితమై ఉంటాయన్నారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలిగితీయడమే చిత్రలేఖనం యొక్క ఉద్దేశంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## మంత్రిని సన్మానించిన చల్లాబీ అంకెనపల్లి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను శనివారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెనుకబడిన ఈ ప్రాంతానికి పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసి మీ చేతుల మీదుగా ప్రారంభించడం మా ప్రాంత వాసుల అదృష్టమని వారు తెలిపారు.

## ఉదయగిరిని జిల్లా చేయాలని వినతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అనాదిగ అభివృద్ధికి నోచుకోని ఉదయగిరిని జిల్లా కేంద్రంగా చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల చర్యలు చేపట్టాలని శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌తోపాటు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు టిడిపి బీజేపీ నియోజకవర్గ లీగల్ సెల్అధ్యక్షులు రామారావు సురేష్‌లు వినతిపత్రం అందజేశారు. అలాగే నియోజకవర్గంలో న్యాయవాదులకు ఇంటి నీవేష స్థలాలు మంజూరు చేయాలని వారు తెలిపారు. అనంతరం మంత్రి ఎమ్మెల్యే లను సన్మానించి పుష్ప గుచ్చం అందజేశారు.

## మంత్రికి ఘన స్వాగతం : బీజేపీ యువమోర్చా నాయకులు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ప్రభుత్వ వైద్యశాల నందు డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించడానికి కావలి నుంచి వింజమూరుకి వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్యవిద్య శాఖ మంత్రి సత్య కుమార్ జలదంకి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం వద్ద ఆగారు. ఈ సందర్భంగా యువమోర్చా నాయకులతో రాష్ట్ర బీజేపీ యువమోర్చా ఉపాధ్యక్షుడు వద్దే శ్రీనాథ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. జలదంకి మండల అధ్యక్షుడు ముడి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ మండల నాయకులు, రాష్ట్ర నాయకులు, జనసేన మండల అధ్యక్షుడు తోట మురళి, జనసేన నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యల మీద అర్జీలు కూడా సత్య కుమార్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు చల్లా హనుమరెడ్డి, ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవ్ రావు యాదవ్, వంగవరపు మధుసూదన్ రెడ్డి, బలభద్ర ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి వంటేరు రాకేష్, ఉపాధ్యక్షుడు కమతం బాలకోటయ్య యాదవ్, కార్యదర్శి బలభద్ర మల్లికార్జున, యువ మోర్చా మండల అధ్యక్షుడు ఆతిన చైతన్య యాదవ్,



ప్రధాన కార్యదర్శులు కుట్టుబోయిన ప్రవీణ్ కుమార్ యాదవ్ కామేపల్లి మణికంఠ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేలపాటి మునలయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ కెనాల్ పనులకు అనుమతులు మంజూరు చేయాలి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అటవీ శాఖ చీఫ్ కన్సర్వేటర్ కార్యాలయంలో బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ రిప్రజెంటేషన్ ఇచ్చారు. శనివారం సెలవు కావడంతో మంగళగిరిలోని అరణ్య భవన్లో సెక్షన్ ఆఫీసర్‌కు ఆధారాలతో కూడిన వినతి పత్రం అందించారు. వన్యప్రాణి సంరక్షణ కేంద్రంగా ప్రభుత్వం గుర్తించక ముందే కెనాల్ పనులు 70శాతం పూర్తయ్యాయి. సోమశిల రాపూర్ కెనాల్ పనులు జీవో నెంబర్ 99.5.2006 ఇరిగేషన్ క్యాడ్ 399 కోట్లు వ్యయంతో కెనాల్ పనులు జరిగాయి. అటవీ శాఖ అనుమతులు లేక 220 కోట్లు పనులు నిర్వీర్యంగా మారాయి. 7 కిలోమీటర్లలో అభయారణ్యం ఉందని అటవీ శాఖ పనులు ఆపివేసింది. దేశ అభివృద్ధిలో భాగంగా జాతీయ జలాశయాల కొరకు వందల అనుమతులు ఇచ్చారు. పదివేల మందికి నీటి కోసం ఆ విధంగానే అనుమతులు మంజూరు చేయాలని రమేష్ విజ్ఞప్తి చేశారు తెలంగాణాలో నేషనల్ హైవే కొరకు 11 కిలోమీటర్లు ఓవర్ పాస్ వంతెనలు. వన్యప్రాణులు కెనాల్స్‌లో పడకుండా లియో పార్ట్ ప్రూఫ్ ఫెన్సింగ్ నిర్మించి రహదారులకు అటవీ అనుమతులు ఇచ్చారు. తమిళనాడు కేరళ సరిహద్దులలో వన్యప్రాణుల కోసం కనోపి వంతెనలు. చిన్నార్ వైల్డ్ లైఫ్ సాంక్చరీ. జాతీయ రహదారి కోసం 15 కిలోమీటర్ల 19 కనోపి వంతెనలు నిర్మించారు. ఉడుతలు కోతులు కోసం 9 నట్టినారో వంతెనలు నిర్మించారు. అస్సాంలో 125 గిబ్బన్ జాతి కోతులు కొరకు పందిరి వంతెన నిర్మించారు.నెల్లూరు జిల్లాలో సోమశిల కండలేరు జలాశయాలు నీటిమట్టం కంటే ఎత్తైన రాపూర్ 9గ్రామాలలో పదివేల మందికి నీటి వసతి అభివృద్ధికి దూరంగా ఉన్నారు. అడవిలో ప్రాణులకు పర్యావరణ రక్షణ కల్పించే మనుషులకే పర్యావరణ అనుమతులు ఆటంకంమారాయి.

## జేవీవీ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం కావలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జేవీవీ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు గౌరవాధ్యక్షులు బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రజలు కూల్ డ్రింక్స్ మాని సహజ పానీయాలు సేవించండి అనే నినాదంతో శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వేసవి తీవ్రత రాను రాను పెరిగిపోతుందని శీతల పానీయాలైన కూల్డ్రింక్స్ అలవాటుగా సేవిస్తున్నట్లయితే స్థూలకాయం, కిడ్నీ, మరియు లివర్ సంబంధిత వ్యాధులు అధిక రక్తపోటు, ఎముకలు పెలుసు బారిపోవడం క్యాన్సర్, పురుషత్వం లోపాలు, మధుమేహం, వ్యాధులు వచ్చేదానికి అవకాశాలు ఉన్నాయని ఆర్థికంగా నష్టపోతారని తెలియజేశారు. అదేవిధంగా శీతల పానీయాలకు ప్రత్యామ్నాయంగా పండ్లరసం, నిమ్మరసాలు, చెరుకు రసం, కొబ్బరి నీళ్లు వంటి సహజ పానీయాలు తాగినందు వల్ల వాటిలో ప్రోటీన్లు విటమిన్లు ఆయన పొటాషియం, పీచు పదార్థములైన పోషక విలువలు శరీరానికి ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయని అదేవిధంగా రైతన్నలకు ఆర్థికంగా మేలు జరుగుతుందని దేశ అభివృద్ధి కి



తోడ్పటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జేవీవీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదిరెడ్డి హరినాథ్, టి.సుబ్బరామ శర్మ ఆకుల రమణయ్య, పాపిశెట్టి జానకిరామ్, జి.కళ్యాణి,. మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు రాయపాటి దిలీప్, బాబ్జి, స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు జేవీవీ ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, వెంకయ్య ఖాదర్బాషా కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## రఫీ కుటుంబాన్ని పరామర్శించిన ప్రసన్న

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాళెం మండలం, పోలినాయుడు చెరువు గ్రామంలో టీడీపీ కార్యకర్తల చేతిలో క్రూరమైన హత్యకు గురైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెద్ద రఫీ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. రాజకీయ కక్షలతో తన భర్త ని పొట్టనబెట్టుకున్నారంటూ ఆ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు.తన ఇద్దరుఆడ పిల్లల భవిష్యత్తుకు తోడుగా నిలవాల్సిన తండ్రి దారుణ హత్యకు గురికావడం వారిని మరింత కుంగదీసింది పెద్ద రఫీ హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే విధంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున న్యాయపోరాటం చేస్తామని ఆ కుటుంబానికి హామీ ఇచ్చినమాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర వైసీపీ పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలోబుచ్చి మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, బుచ్చి నగర పార్టీ అధ్యక్షులు షేక్ షాహుల్, వైసీపీ సీనియర్ నాయకులు కోదూరు మధుసూదన్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ వైసీపీ డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ అల్లాబక్షు, 18వ వార్డు వైసీపీ ఇన్‌చార్జ్ మోర్ల భరత్, బుచ్చి నగర వైసీపీ మైనార్టీ విభాగం అధ్యక్షులు పఠాన్ రసూల్, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాలెం నగరపంచాయతీ పరిధిలోని ఆరవ వార్డులో గత పది సంవత్సరాలుగా విద్యుత్ స్తంభాలు లేక చీకటిలో ఉన్న వీధిని గత నెలలో గడపగడపకు ప్రశాంతమ్మ కార్య క్రమంలో భాగంగా ఆరవ వార్డు బ్రాహ్మణ వీధి పర్యటించినప్పుడు ప్రశాంతిరెడ్డి దృష్టికి, చైర్మన్ మోర్ల సుప్రజా మురళి, వైస్ చైర్మన్ పఠాన్ నస్రీన్, ఆరవ వార్డు కౌన్సిలర్ షేక్ రహమత్ తీసుకు వెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆ వీధికి విద్యుత్ స్తంభాలు లైట్లు ఎమర్జెన్సీగా ఏర్పాటు చేసినందుకు గాను ఆ వీధిప్రజలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సంలో మంత్రి



**కావలి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డయాలసిస్ యూనిట్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. ఇక ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వింజమూరు పరిసర ప్రాంతాల్లో డయాలసిస్ పేషెంట్లు ఒక మంచి రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి అవకాశాన్ని ప్రవేశ పెట్టడం ముఖ్యమంత్రికి ఎంతో ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సీఎం చంద్రబాబు ముందుకు సాగిపోతున్నారని వారు తెలిపారు. జిల్లా డిసిహెచ్ఎస్ మునికృష్ణ, కావలి ఏరియా వైద్యశాల డాక్టర్ రోహిత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు సినీనటుడు బాబుమోహన్ ప్రశంస



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు శివశంకరయ్య ఉమ్మడి తెలుగు రాష్ట్ర మాజీ కార్మిక శాఖ మంత్రి, సిని హాస్య నటులైన బాబుమోహన్ నెల్లూరు నందలి ఒక వసతి భవనం నందు చిత్ర పరిశ్రమ సభ్యుల మధ్య శివశంకరయ్య దారపు చిత్రకళను గురించి అందరికీ వివరిస్తూ, తాను అనేక మంది కళాకారులను సన్మానించి బహుమతులు అందించానని కానీ ఇలాంటి దారపు చిత్రకళ ఎక్కడా చూడలేదని, అందులో దారం ఎక్కడ ప్రారంభించారో, మరలా అక్కడే అంతమయ్యే విధముగా చేయుట నిజంగా దేవుడు ఇచ్చిన వరంగా ఉందని శనివారం ప్రశంసించారు. కాగా తాము సినీ షూటింగ్ నిమిత్తం అల్లూరు పరిసర ప్రాంతాల్లో జరుగుతుండగా ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. తమ పెద్దకుమారుడు దివంగత పవన్ కుమార్ పేరున ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు సహాయం చేస్తున్నామని, ట్రస్ట్ మేనేజర్ రాజ్ కుమార్ శివశంకరయ్యకు తెలియటం వల్ల నెల్లూరుకు వచ్చాము తమని వీలుంటే కలవాలని సూచించారని తెలిపారు. మొదటగా పవన్ గారి దారపు చిత్రంను ఫ్రేమ్ చేసి ఇవ్వగా నాకుమారుడు పవన్‌ను డిటోగా వేశావని బిడ్డను గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతం అయ్యారు. కొంత సమయానికి తేరుకొని మిగిలిన దేవతా చిత్రాలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసి కళను కొనియాడి టీచర్‌ను అభినందించి హైదరాబాద్ వస్తే తమ ఇంటికి తప్పక రావాలని ఆహ్వానించారు.

# అంకాలమ్మ తల్లి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** పెద్దిరెడ్డిపల్లి గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ అంకాళమ్మ తల్లి ఆలయం శతాబ్దాల చరిత్రను మోస్తూ భక్తుల విశ్వాసానికి నిలయంగా ఉంది. ఈ ఆలయం తాజాగా పునర్నిర్మితమై ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించబడుతున్న పునః ప్రతిష్ఠా మహోత్సవాల్లో తుది దశకు చేరుకుంది. ఆదివారం ఉదయం జరగబోయే మహా కుంభాభిషేకం ఈ మహోత్సవానికి తుది శిఖర ఘట్టంగా నిలవబోతోంది. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా దర్శించేందుకు దేశమంతటినుండే కాకుండా విదేశాల నుండీ భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. పునర్నిర్మాణం అనంతరం నూతనంగా తీర్చిదిద్దిన గర్భగృహంలో తల్లి మూర్తికి ప్రాణ ప్రతిష్ఠ, యంత్ర స్థాపన, వాస్తు పూజ, హెూమాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, కుంకుమ పూజ వంటి సంప్రదాయబద్ధమైన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య, భక్తులు నిత్య పూజల్లో పాల్గొంటూ ఆధ్యాత్మికతలో లీనమయ్యారు. గ్రామస్థులు ఆలయ అభివృద్ధిలో తమకు తలమానికంగా భావించి విరాళాల రూపంలో, సేవా కార్యక్రమాల ద్వారా విశేషంగా తమ పాత్రను పోషించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కూడా హాజరై తమ ఆశీస్సులు అందించారు. తల్లి ఆలయ చరిత్రను పరిశీలిస్తే, గ్రామ ప్రజలకు ఆమె పరమ శక్తిరూపంగా దర్శనమిచ్చిన అనేక ఘటనలు చెబుతారు. ఒకప్పుడు మహామారి నుండి గ్రామాన్ని కాపాడిన సందర్భం, సుదీర్ఘ వర్షాభావంలో తల్లి ఆశీస్సులతో వర్షం పడటం వంటి అనుభవాలను భక్తులు తరతరాలుగా వింటూ వస్తున్నారు. ఈ విశ్వాసమే ఆలయ పునర్నిర్మాణానికి ప్రేరణగా నిలిచి, ప్రస్తుతం దీనిని అంతర్జాతీయ భక్తిగామ్యంగా మార్చింది. ఈ ఐదు రోజుల మహోత్సవాల్లో ప్రతి రోజు భక్తుల ఉత్సాహంతో, గ్రామ వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.



అనేక వేదికల్లో సంగీత, నృత్య, హరికథ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తులకు అన్నదానం అందించేందుకు ఆలయ ట్రస్ట్, గ్రామ పెద్దలు సమన్వయంగా పనిచేశారు. చివరి రోజు అంటే ఆదివారం ఉదయం జరిగే మహా కుంభాభిషేకం సందర్భంగా ప్రత్యేక అలంకారం, పుష్పార్చన, అభిషేక సేవలు నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలనే తపనతో భక్తులు ముందుగానే పెద్ద సంఖ్యలో గ్రామానికి చేరుకుంటున్నారు. ఆలయ ప్రాంగణం అత్యంత పవిత్రతతో నిండిపోవడం, భక్తుల తపన, నిర్వాహకుల కృషి all these have made the event a spiritual renaissance for the entire region. పునఃప్రతిష్ఠా అనంతరం ఈ ఆలయం గ్రామస్థులకు మాత్రమే కాకుండా, సమస్త భక్త సమాజానికి శక్తి, శాంతి, దైవిక రక్షణకు కొత్త దిక్సూచి కావడం ఖాయం. ఈ మహోత్సవం ద్వారా తల్లి ఆలయం సనాతన ధర్మానికి ఒక జీవ చిహ్నంగా నిలవనుంది. ఈ తరహా ఘనమైన ఉత్సవాలు గ్రామ సంస్కృతిని, భక్తుల నమ్మకాన్ని, భారతీయ ఆధ్యాత్మిక సంపదను ప్రపంచానికి చాటి చెబుతున్న దార్శనిక ఘట్టాలుగా నిలుస్తున్నాయి.

# పెనుశిలస్వామి ఉత్సవకమిటీ సభ్యులుగా కిన్నెర

## మంత్రి ఆనం, ఎమ్మెల్యే కురుగొండ్లకు సన్మానాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పెంచలకోనలోని శ్రీశ్రీశ్రీ పెనుశిల లక్ష్మి నరశింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులుగా ఆత్మకూరు పట్టణానికి చెందిన కిన్నెర నరశింహరావును నియమించారు. ఈమేరకు రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ నుండి ఉత్తర్వులు ఆయనకు చేరాయి. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి నరశింహరావును గుర్తించి ఈకమిటీలో స్థానం కల్పించారు. నరశింహరావు గతంలో ఐదేళ్ళ పాటు ఆత్మకూరు మండల నాయీబ్రాహ్మణ సహకారసంఘం అధ్యక్షుడుగా, ఎల్‌ఆర్‌పల్లి ప్రాథమిక పాఠశాల విద్యాకమిటీ సభ్యులుగా వ్యవహరించారు. మండలస్థాయిలో, పట్టణంలో గుర్తింపు కలిగిన నరశింహరావు తమ సామాజికవర్గానికి నాయకుడుగా వ్యవహరిస్తుంటారు. ఆయన ఆత్మకూరు పట్టణంలోని జెఆర్‌పేటలో ఉన్న శ్రీవినాయకస్వామి మండపకమిటీ సభ్యులుగా కూడా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా నరశింహరావు మాట్లాడుతూ.. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తనకు అవకాశం కల్పించడం అత్యంత సంతోషదాయకమని, పెనుశిల లక్ష్మినరశింహస్వామి సన్నిధిలో భక్తులకు సేవలు చేసుకునే భాగ్యం లభించిందన్నారు. ప్రత్యేకంగా





మంత్రి ఆనంకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, తనను ఆలయ ఉత్సవకమిటీ సభ్యులుగా నియమించేందుకు సహకరించిన పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలని నరశింహరావు పేర్కొన్నారు. శనివారం నరశింహరావు తొలిసమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణలను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో నరశింహరావు సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# 5న లేఅవుట్‌లపై సర్వే చేపట్టనున్న పైలెట్ ప్రాజెక్టు కమిటీ

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని లే అవుట్‌లపై పైలెట్ ప్రాజెక్టు కమిటీ సోమవారం సర్వే నిర్వహించనున్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత అధికారులను పైలట్ ప్రాజెక్టు కమిటీగా సర్వేకు నియమించారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులతోపాటు, నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, ఎమినిటీలు బృందాలుగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో లేఅవట్లపై సర్వేలు చేపట్టనున్నారు. నుడా పరిధిలో ఉన్న లేఅవుట్ లతోపాటు, అక్రమ లేఅవుట్లు ను ఈ సర్వే బృందం గుర్తించనున్నారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కె.హిమబిందు కావలి, బోగోలు, అల్లూరు ప్రాంతాల్లో ప్లానింగ్ కార్యదర్శులు, ఎమ్యూనిటీస్‌తో కలిసి సర్వే చేపట్టానన్నారు. అదేవిధంగా మంగళగిరి, గుంటూరు, ఒంగోలు, ఆత్మకూరు, విజయవాడ, అనంతపురం ప్రాంతాల నుంచి టౌన్ ప్లానింగ్, డిటిసిపి అధికారులు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుంచి మొత్తం 17 మంది అధికారులు బృందాలుగా జిల్లాలోని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీపరిధిలోని లేఅవుట్ అన్నింటిలో కమిటీ సర్వే చేపట్టనున్నారు.

# వేసవి కాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్వచ్ఛంద- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం కావలి పట్టణంలోని భువన నిర్మాణ కార్మికులకు, ఆర్టీసీ బస్టాండ్ లోని హమాలీలకు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కావలి పట్టణ మున్సిపల్ ప్రజారోగ్య విభాగం నందు పనిచేయుచున్న ఎండి బషీర్ శానిటరి ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌ఫెక్టర్, శా నిటరీ సెక్రెటరీ, మేస్త్రీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త పరామర్శించిన ఆనం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న 25వ డివిజన్, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్త మాధవి కుమార్తె చి.ప్రవళికను నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి పరామర్శించడం జరిగింది. అలాగే వారికి అందుతున్న వైద్యం గురించి వైద్యులతో మాట్లాడటం జరిగింది వారికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జుబేర్, షేక్ జాహిద్, మురళి యాదవ్ పాల్గొన్నారు.



# పలు డివిజన్లలో శానిటేషన్ పనులను పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని 17వ12వ వార్డు కి సంబంధించిన ధనలక్ష్మీపురం మెయిన్ రోడ్డు వద్ద శానిటేషన్ పనులను పర్యవేక్షించారు. 12వ వార్డు సచివాలయానికి సంబంధించన సెక్రటరీ మస్టర్‌కి తగు సమయంలో హాజరుకానుందున అతనికి షోకాస్ నోటీస్ జారీ చేశారు. అనంతరం 19వ వార్డ్ రామలింగాపురం అన్నా క్యాంటీన్ వద్ద పూడిక తీసిన కాలువలను పరిశీలించారు. తదుపరి 45వ వార్డు ఆత్మకూరు బస్టాండ్, 51వ వార్డు బోసు బొమ్మ వద్ద జరుగుతున్న శానిటేషన్ పనులను పర్యవేక్షించి సెక్రటరీస్, వర్కర్లకు తగు సూచనలు ఇచ్చారు. ఏసీ మార్కెట్ అన్నా క్యాంటీన్‌ను సందర్శించి టోకెన్ విధానాన్ని పర్యవేక్షించి, అక్కడ భోజనం చేస్తున్న వారితో ఆహారం నాణ్యత గురించి వారి అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు.

# పార్టీ బలోపేతానికి మరింతసమిష్టి కృషి సాగిద్దాం

## మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరం సమిష్టిగా కృషి సాగిద్దామని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల వైసిపిలో నూతనంగా పదవులు పొందినవారు శుక్రవారం ఆత్మకూరులోని వైసిపి కార్యాలయంలో మేకపాటి విక్రమ్‌రెడ్డిని కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా పదవులు పొందినవారిని విక్రమ్‌రెడ్డి సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ తమను గుర్తించి బాధ్యతలు అప్పగించి అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నామని పదవులు పొందిన నాయకులు పేర్కొన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, రాష్ట్ర వైసిపి మున్సిపల్ విభాగం ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనందరెడ్డి, ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైసిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లులను విక్రమ్‌రెడ్డి శాలువాలు,



పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ.. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ పార్టీ ఇచ్చే పిలుపుమేరకు అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని, నిర్వహించాలని, తాను అందరికీ అండగా ఉంటూ సహకారమందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కార్యక్రమం ఏర్పాట్ల పట్ల ఎమ్మెల్యే కాకర్ల హర్షం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి మంజూరు చేసిన డయాలసిస్ కేంద్ర ప్రారంభోత్సవానికి వస్తున్న మంత్రి పర్యటన కార్యక్రమంలో చేసిన ఏర్పాట్ల పట్ల ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు చేబ్రోలు వసంతరావుల ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లను ఘనంగా చేశారు మంత్రి, ఎమ్మెల్యే వైద్యశాల సమీపంలోకి రాగానే డిజె, కోలాటంను ప్రదర్శించి స్వాగతం పలకడం సంతోషాన్నిచ్చిందని తెలిపారు. చిన్నారులు ప్రదర్శించిన కోలాటం మనసుకు హత్తుకుందన్నారు. సభా వేదిక వచ్చిన ప్రజానీకానికి ఎలాంటి లోపం లేకుండా ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండ విజయవంతంగా నిర్వహించడం శుభ పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల సమస్యలను పరిష్కరించాలి

## ఏబిఆర్ఎస్ఎం ఆరోగ్య మంత్రికి వినతి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘం (ఏబీఆర్ఎస్ఎం) ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి సత్య కుమార్ కుప్రభుత్వ వైద్య కళాశాలలు, రిఫెరల్ ఆసుపత్రుల సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించింది. రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ వైవీ రామిరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య విద్య ఫ్యాకల్టీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించిన ఆసుపత్రులలో వైద్య పరికరాల, మౌలిక సదుపాయాలు, ప్రయోగశాలల సౌకర్యాలను మెరుగుపరచాలని, ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రులలో పోస్ట్ గ్రాడ్యుయేట్ పోస్టుల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ వైద్య కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల ప్రమోషన్లలో చాలా ఆలస్యం జరిగిందని, ప్రమోషన్ల కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఏబీఆర్ఎస్ఎం అభ్యర్థించింది.



పైన పేర్కొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి సత్య కుమార్ ఏబీఆర్ఎస్ఎంకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంగయ్య, ఏపీయూఎస్ ప్రతినిధులు శ్రీనివాసులు రెడ్డి, తిరుపాల్, మధు, కృష్ణారెడ్డి, కొండా రెడ్డి పాల్గొన్నారు.

## తేనేటి విందులో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి మంజూరు చేసిన డయాలసిస్ సెంటర్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శనివారం ప్రారంభించారు. తదుపరి వైద్యశాల నందు ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో పాల్గొని ఈ ప్రాంత వాసుల కష్ట సుఖాలు తనకు తెలుసునని ఆయన అన్నారు కావున ఈ ప్రాంత పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేశానన్నారు. అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి ఏర్పాటుచేసిన తేనీటి విందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి హాజరయ్యారు సందర్భంగా పులిచెర్ల వెంకట్ నారాయణరెడ్డి శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేయగలరని విజ్ఞప్తి చేశారు డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజలు మీకు ఎల్లకాలం రుణపడి ఉండేలా చేశారన్నారు. తదుపరి అపస్ ఉపాధ్యాయ సంఘం తరఫున, పలువురు ఆయనకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ తేనేటి విందుపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

## చెత్త నుంచి సంపద తయారీపై అవగాహన



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేట మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగిన గ్రామ పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీపై డిపిఓ శ్రీధర్ రెడ్డి శనివారం పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 20 పంచాయితీలలో డోర్ టు డోర్ చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుంది. గ్రామాలలో స్వీకరించిన చెత్తను ఏ విధంగా వర్మి కంపోస్ట్ వినియోగిస్తున్నారని ఆయన అన్నారు. ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ పరిశీలన, చెత్త నుంచి సంపదతయారీ కేంద్రాన్ని, తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో మేకపాటి పరామర్శలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం, మండలంలో ఇటీవల మృతి చెందిన ఇరువురి కుటుంబాలను శనివారం మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. పట్టణంలోని జిల్లా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు, ఫ్యాప్టో కోచైర్మెన్ సోమవరపు భాస్కరరెడ్డి పినతండ్రి సుబ్బారెడ్డి ఇటీవల మృతిచెందడంతో వారి ఇంటికెళ్ళిన విక్రమ్‌రెడ్డి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని పాతజంగాలపల్లిలో వైసిపి నాయకుడు, ఎంపిటిసి మెంబర్ సుచిత్ర భర్త గడ్డం విజయభాస్కరరెడ్డి ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. విజయభాస్కరరెడ్డి సోదరుడు, వైసిపి నాయకుడు గడ్డం శ్రీనివాసులురెడ్డిని, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆరెండు కుటుంబాలను విక్రమ్‌రెడ్డి ఓదార్చి వారికి సానుభూతి తెలపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎటువంటి అనుమతులు లేకుండా
## డ్రోన్ ఎగుర వేసిన వారిపై కేసు నమోదు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని జోగుపల్లి పంచాయతీ పరిధిలో ఉదయం 10గంటల సమయంలో హరికృష్ణ ప్రసాద్, వినోద్, ఇలియాజ్ అనేటువంటి వ్యక్తులు సైదాపురం మండలం జోగిపల్లి గ్రామం, చుట్టు ప్రక్కల గల మైనింగ్ ప్రాంతాలలో ఎటువంటి అనుమతులు లేకుండా డ్రోన్ ఎగురవేసి ప్రజలకు ఇబ్బంది కలుగజేసినందున జోగిపల్లి గ్రామస్తుల వారిని పట్టుకొని స్టేషన్‌లో అప్పగించి గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని ఎస్‌ఐ కాంతి కుమార్ తెలిపారు.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన బీజేపీ నేతలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామాత్యులు సత్య కుమార్‌ను ఆత్మకూరు బిజెపి నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. మంత్రి సత్యకుమార్ శనివారం వింజమూరుకు విచ్చేసిన సందర్భంగా ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్, సీనియర్ బిజెపి నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డిలు కలిసి సన్మానించారు. ఆత్మకూరులో రాష్ట్రదేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారని, ప్రభుత్వ జిల్లా వైద్యశాలను 150 పడకలకు అప్‌గ్రేడ్ చేయించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని, అందుకు వైద్యశాఖా మంత్రిగా సహకరించాలని కుడుముల సుధాకర్‌రెడ్డి కోరారు. ఈ విషయమై మంత్రి రామనారాయణరెడ్డి తనకు వివరిం చారని, త్వరిగతిన చేయాలని వత్తిడి కూడా తెస్తున్నారని మంత్రి సత్య కుమార్ పేర్కొంటూ త్వరలో చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకుడు కరటంపాటి సుధాకర్, ఆర్యవైశ్యసంఘ నాయకుడు పొన్నూరు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని ఆహ్వానించిన ఆలయ ఆహ్వాన కమిటీ సభ్యులు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మే నెల 18వ తేదీన శృంగేరి పీఠాధిపతుల చేత ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగబోవు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గృహానికి వెళ్లి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కావ్యని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందించారు.


# అరాచకం పరాకాష్టకు చేరింది

- నో స్కీమ్స్ ఓన్లీ స్కామ్, సంపద సృష్టి పేరుతో స్కాంలు చేస్తున్నారు
- వెంకటగిరి వైసీపీ ఇన్‌చార్జ్ రామ్ కుమార్ రెడ్డి ఆరోపణ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి అధికారంలో వచ్చిన తర్వాత అరాచకం పరాకాష్టకు చేరుకుందని వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆలోచన నుండి పుట్టిన వాలంటీర్ వ్యవస్థ గురించి ఎన్నికలకు ముందు గౌరవ వేతనం 5వేల నుండి 10వేలు ఇస్తామని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా వున్న 2లక్షల పైన వాలంటీర్ లను తొలగించారని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో ప్రజలు అందరూ వాలంటీర్‌లను తలచుకున్నారు. వాలంటీర్ ఇన్‌చార్జ్‌గా నాగార్జునను నియమించారు. వెంకటగిరి లోనే ఈ ప్రక్రియ మొదలు పెట్టామన్నారు. జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు పెద్దపీట వేస్తాం అన్నారు. వెంకటగిరి నియోజక వర్గంలో జరిగే అన్యాయాలు అక్రమాలు చూస్తూ ఉన్నామన్నారు. పోలీసు స్టేషన్‌లోనే కేసులు విచారణ తీర్పులు జరుగుతున్నాయని చెప్పారు. వెంకటగిరి మున్సిపాలిటీలో చైర్ పర్సన్‌పై పెట్టిన అవిశ్వాసం పెట్టిన కూటమి నేతలు ఓడిపోయారని పేర్కొన్నారు. వెంకటగిరి నియోజక వర్గంలో ప్రభుత్వ భూములు లాక్కోవడం, ఇసుక కనిపిస్తే దోచుకోవడం పక్క రాష్ట్రాలకు తరలించేస్తున్నారు. కలువాయి మండలం తెలుగురాయపురం, రాజుపాలెం వద్ద అక్రమంగా ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసి రోడ్లు వేసి ఇసుక తరలిస్తూనే ఉన్నారు. అధికారులకు చెబితే తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టడం తప్ప చర్యలు లేవుని చెప్పారు. అక్రమార్కులు భయపడే రోజులు పోయాయని చెప్పారు. అధికారులు, ప్రభుత్వం ఏమి చేస్తున్నాయని ప్రశ్నించారు. అక్రమ ఇసుక మొత్తం బెంగుళూరుకు తరలిస్తున్నారని తెలిపారు. సైదాపురంలో క్వార్జ్ అక్రమ మైనింగ్‌పై ఓ సినిమా తీయొచ్చు అన్నారు. అధికారికంగా మైన్స్ ఉన్న వారిని బెదిరించి 50 శాతం వాటా మాకే ఇవ్వాలి అంటూ మైన్ లు మొత్తం తమకే ఇస్తే వ్యాపారం చేసి వచ్చిన దానిలో 50 శాతం ఇస్తా అంటున్నారు.ఫిని క్వార్జ్ ప్రైవేటు లిమిటెడ్ జనవరి 25, 2025లో 5 మంది డైరెక్టర్ లుగా మన్నెమాల విజయ కుమార్ రెడ్డి ఎండీగా మేకా రవీంద్ర బాబు, ముళ్ళపూడి ప్రభాకర్ రావు,వీర్రాజు మావూరి, డైరెక్టర్‌లుగా ఒక కంపెనీ స్థాపించారు. నాలుగు నెలల ముందు స్థాపించిన ఫిని క్వార్జ్ కంపెనీ ఒక్కటే క్వార్జ్ ఖనిజం మొత్తం ఎగుమతులు చేస్తుంది, మరి ఎన్నో సంవత్సరాలుగా వున్న కంపెనీలు మాత్రం మూత బడిపోయాయి. మేం అధికారం లోకి వస్తె ఈ కంపెనీ అక్రమ వ్యవహారాలు అన్ని బయటకు తీస్తామన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు వాడుతూ అరాచక శక్తులు విజిలెన్స్ అధికారులుగా వ్యవహరిస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నట్టు, అడవుల్లో కూడా అక్రమ మైనింగ్ చేస్తుంటే మాట్లాడరా? కాకినాడలో సీజ్ ద షిప్ అన్న పవన్ సైదాపురంలో జరుగుతున్న అక్రమ మైన్ పై మాట్లాడాలని సూచించారు. రౌడీ షీటర్‌లతో అక్రమ మైన్‌లు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అక్రమ మైనింగ్ చేస్తే అనుమతులు అవసరం లేదు, అక్రమ ఇసుక తరలిస్తుంటే అనుమతులు అవసరం లేదు,కానీ అక్రమ మైన్‌లు సందర్శకోసం వెళుతున్న వైసిపి నాయకులను మాత్రం అనుమతులు తీసుకోవాలని పోలీసులు అడ్డుకుంటారని వివరించారు. అక్రమ వ్యవహారాలు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకు వెళతామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఒక్క రూపాయి తో పురసా కంపెనీకి 60 ఎకరాలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. సంపద సృష్టి అంటే రాష్ట్రంలో అన్ని వనరులు దోచుకోవడమే అన్నారు. ప్రధాన మంత్రి సభలో లోకేష్ స్టేజ్ మీద ఎందుకు కూర్చున్నారో చెప్పాలని కోరారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండానేగతం లో కంటే ఎక్కువ అప్పులు చేశారు. ఆ డబ్బులు ఎక్కడకు పోయాయే చెప్పాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం మరో రెండేళ్లు మాత్రం అధికారంలో ఉంటుంది. 2027లో జమిలి ఎన్నికలు వస్తాయి వైసిపి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డితోపాటు సైదాపురం మండల కన్వీనర్ మనరపు రవి, వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, రాపూరు మండల కన్వీనర్ మధురెడ్డి, కలువాయి మండల కన్వినర్ కృష్ణా రెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీనివాసులరాజు మరి కొంతమంది మండల నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గం ఇందు కూరుపేట మండలంలోని గంగపట్నం పల్లిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల దేవస్థానం నందు శనివారం వైసీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా అత్యంత వైభవంగా శ్రీశ్రీశ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మావులూరు శ్రీనివాసులు రెడ్డి సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వంలో సీతారాముల దేవస్థానానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, ఆ దేవాలయాన్ని పూర్తిచేసుకుని నేడు ఆ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠను అత్యంత వైభవంగా జరుపుకుంటున్నామని అన్నారు. పల్లిపాలెం గ్రామంలో దేవాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే నల్లప రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిఎంతో కృషి చేశారని ఆయనకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలోవైఎస్సార్సీపీ నాయకులు సిగినం సుబ్రహ్మణ్యం, అంగ పకీరయ్య, తంబు వెంకటేశ్వర్లు, సీతారామభక్తులు గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని ఆ సీతారాముల కరుణాకటాక్షాలకు పాత్రులయ్యారు.

## నూతన జీఐఎస్ మాస్టర్ ప్లాన్ విడుదల



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని నెల్లూరు నగరంకు సంబంధించి నూతన జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్‌ను జీవో ఎంఎస్: 50గా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ (హెచ్2) విభాగం తేదీ 26-03-2025 ద్వారా గవర్న మెంట్ వారు ఆమోదించి ఉన్నారని. సదరు జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్‌ను ప్రజలకు తెలియజేయుటకు నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం నందు ఫ్లెక్సీ ద్వారా డిస్ప్లే చేసి ఉన్నారని నగరపాలక సంస్థ కమిషనర్ వై.వో. నందన్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ముగిసిన సీతారాముల ఉత్సవాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని జీ.చెర్లోపల్లి గ్రామంలో 3 రోజులుగా నిర్వహిస్తున్న సీతారాముల ఉత్సవాలు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టారు. అనంతరం వసంతోత్సవం పారు వేట కార్యక్రమాలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంతో పాటు పరిసర గ్రామాలప్రజలు పాల్గొన్నారు.

# వేసవి నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు చేపట్టండి

### కమిషనర్ వై.ఓ.నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో వేసవికాలం దృష్ట్యా తాగునీటి సరఫరా సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ వై.ఓ.నందన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని డివిజన్లలో తాగునీటి చేతి బోర్ల పనితీరును పరిశీలించి, అవసరమైన వాటికి రిపేర్లు చేయించాలని సూచించారు. చేతి బోర్ల మరమ్మతులకు అవసరమైన స్పేర్ పార్ట్స్, అదనపు సిబ్బందిని నియమించుకుని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. చేతి బోర్లు అవసరం లేని ప్రాంతాలలో వాటిని పూర్తిగా తొలగించాలని తెలిపారు. అదేవిధంగా అన్ని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, వాటి కెపాసిటీకి తగినట్లుగా నిండేలా చర్యలు తీసుకొని, అనంతరం తాగునీటి సరఫరా చేపట్టాలని సూచించారు. వైయస్సార్ నగర్ పరిధిలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న కారణంగా తాగునీటి ట్యాంకర్ల సరఫరా ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ప్రధాన మార్గాల్లోని డివైడర్లపై ఉన్న పచ్చదనాన్ని పరిరక్షించేందుకు ట్యాంకర్ల ద్వారా కాకుండా డ్రిప్ సిస్టం నీటి సరఫరా విధానాన్ని అవలంబించాలని, ఈ నెల చివరి నాటికి ఆ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బహిరంగ ప్రదేశాలలో చల్లటి ప్రాంతాలలో పశుపక్షాదులు దాహార్తిని తీర్చుకునేందుకు వీలుగా చిన్నపాటి ఏర్పాట్లను చేయాలని కమిషనర్ సూచించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో మేజర్, మైనర్ డ్రైన్ కాలువల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని, వాటి నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు నివేదించాలని కమిషనర్ ఆదేశించారు. నగరవ్యాప్తంగా ఉన్న అన్ని పార్కులలో పచ్చదనం, పర్యావరణానికి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ తాగునీటి కుళాయిల ద్వారా నీటి వృధా కాకుండా అన్ని డివిజన్లలో పర్యవేక్షించాలని, అవసరం లేని ప్రాంతాలలోని పబ్లిక్ ట్యాప్లను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. నీటి కుళాయి పన్నులను 'వాడకాన్ని బట్టి చార్జీలు' విధించడాన్ని కౌన్సిల్ సమావేశంలో ఉంచి ఆమోదించేలా ప్రతిపాదన రూపొందించాలని సూచించారు. అన్ని డివిజన్లలో అనధికారికంగా ఉన్న తాగునీటి కొళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించే పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, అధికారులు శేషగిరిరావు, రహంతు జానీ, శ్రీనివాసులు, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చి మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ ప్రజావసరాల కోసంతేజో డెవలపర్స్ సౌజన్యంతో చేపట్టిన మార్కెట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. 68 షాపులతో నిర్మిస్తున్న బుచ్చి పట్టణ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు. జూన్ నాటికి షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ, ఆక్రమణల తొలగింపుకు సంబంధించి పాత్రికేయులు అడిగిన ఒక ప్రశ్నకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమాధానమిస్తూ ప్రజలకు యిబ్బంది లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలోబుచ్చి మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, పట్టణ కౌన్సిలర్లతో పాటు టీడీపీ నాయకులు బత్తుల హరికృష్ణ, సూరా శ్రీనివాసులు రెడ్డి, మోర్ల మురళి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిషోరబాలికల అవగాహన లక్ష్యంగా కిశోరవికాసం : సీడీపీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కిషోరబాలికలకు అవగాహన కల్పించడం, చైతన్య పరచడం లక్ష్యంగా కిషోరవికాసం కార్యక్రమాన్ని వేసవిలో శిక్షణా కార్యక్ర మంగా ప్రభుత్వం రూపొందించిందని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధి లోని పేరారెడ్డిపల్లి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో సునీలత అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కిషోరబాలికలు తీసుకోవాల్సిన ఆహారం, పాటించాల్సిన వ్యక్తిగతజాగ్రత్తలను ఆమె వివరించి అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని కిషోరబాలికలకు తగిన అవగాహన కల్పించాలని కోరారు. కిశోరవికాసం కార్యక్రమం మే 2వ తేదీ ప్రారంబించి జూన్ 10వ తేదీ వరకు నిర్వహించాల్సి ఉందని, గ్రామాల్లో ఈ కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం గావించి కిశోర బాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆమె అంగన్ వాడీ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లకు సూచించారు. మహిళాపోలీస్, ఏఎన్‌ఎం, వివోఏ తదితరుల సమస్వయంతో ఈకార్యక్రమం నిర్వహించాలని ఆమె అంగన్‌వాడీ కార్యక ర్తలకు సూచించారు. తొలిరోజైన శుక్రవారం బాలికలు ఒకరినొకరు పరిచయం చేసుకోవడం, కార్యక్రమ లక్ష్యాలు వివరించడం జరిగిందని, ఈనెల 6వ తేదీ రుతుక్రమం, పరిశుభ్రత,లైంగికవిద్య పట్ల అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. 9వ తేదీన పునరుత్పత్తి ఆరోగ్యం, బాల్యవివాహాల వలన కలిగెడి దుష్ప్రభావాలు గురించి. 13వ తేదీన బాలల హక్కులరక్షణ, పివోసిఎస్‌వో చట్టం గురించి, 16వ తేదీన కౌమారదశలో (కిశోరదశ)



రక్తహీనత బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 20వ తేదీన ఆడ పిల్లల లింగవివక్ష, అసమానతలు గురించి, 23వ తేదీన ఉన్నతవిద్య నైపుణ్యాలు, కెరీర్ మార్గదర్శకత్వం గురించి, 27వతేదీన సైబర్‌నేరాలు, ఆన్‌లైన్ భద్రత, వివిద సమస్యలు ఎదుర్కోవడం గురించి, 30వ తేదీన ఆర్థికఅంశాల నిర్వహణ, పొదుపు గురించి, జూన్ 3వ తేదీ కౌమారబాలికల నాయకత్వం, సాధికారత గురించి, 6వతేదీన శారీరకవ్యాయామం, క్రీడలు, ఆటల ప్రాముఖ్యత గురించి, 10వతేదీన బ్యావివాహాల వలన కలిగెడి దుష్ప్రభావాలు, నివారణ గురించి అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. జూన్ 4వ తేదీన అందరూ తమ పరిధిలోని కిషోరబాలికల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని సునీలత కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నారా యణమ్మ ప్రసంగించగా అంగన్‌వాడీ కార్యకర్తలు వేణుకుమారి, వాణిశ్రీ, లక్ష్మినారాయణమ్మ, పరమేశ్వరి, ఏఎన్‌ఎం రాజేశ్వరి, సచివాలయ సిబ్బంది శ్రీలక్ష్మి, ఆశాకార్యకర్తలు కిషోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# కిషోరబాలికలకు వేసవిశిక్షణా కార్యక్రమం కిషోరవికాసం : సూపర్‌వైజర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కిషోరబాలికలకు వేసవిశిక్షణా కార్యక్రమంగా కిశోరవికాసం అనే కార్యక్రమంను ప్రభుత్వం రూపొందించిందని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం అశ్వనీపురం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహనా సదస్సును, పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కిషోరబాలికలు వ్యక్తిగతంగా పాటించాల్సిన జాగ్రత్తలను, రక్త హీనత లేకుండేలా తీసుకోవాల్సిన పౌష్టికాహారాన్ని గురించి ఆమె వివరించి అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని కిశోరబాలికలకు తగిన అవగా హన కల్పించాలని నాగేశ్వరమ్మ కోరారు. కిశోరవికాసం కార్యక్రమం మే2వ తేదీ ప్రారంబించి జూన్10వతేదీ వరకు నిర్వహించాల్సి ఉందని, గ్రామాల్లో ఈ కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం గావించి కిశోరబాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని నాగేశ్వరమ్మ అంగన్‌వాడీ కార్యకర్తలను కోరారు. వేసవిశిక్షణా కార్యక్రమంగా ఈ కిశోరవికాసం కార్య క్రమంను ప్రభుత్వం రూపొందించిందన్నారు. మహిళాపోలీస్, ఏఎన్‌ఎం, వివోఏ తదితరుల సమస్వయంతో ఈకార్యక్రమం నిర్వహించాలని ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. తొలిరోజైన శుక్రవారం బాలికలు ఒకరినొకరు పరిచయం చేసుకోవడం, కార్యక్రమ లక్ష్యాలు వివరించడం జరిగిందని, ఈనెల6వతేదీ రుతుక్రమం, పరిశుభ్రత, లైంగికవిద్య పట్ల అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. 9వతేదీన పునరుత్పత్తిఆరోగ్యం, బాల్య వివాహాల వలన కలిగెడి దుష్ప్రభావాలు గురించి. 13వ తేదీన బాలల హక్కులరక్షణ, పివోసిఎస్‌వో చట్టం గురించి, 16వ తేదీన కౌమారదశలో (కిశోరదశ) రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 20వ తేదీన ఆడపిల్లల లింగవివక్ష, అసమానతలు గురించి, 23వ తేదీన ఉన్నత విద్య నైపుణ్యాలు, కెరీర్ మార్గదర్శకత్వం గురించి, 27వతేదీన సైబర్ నేరాలు, ఆన్‌లైన్‌భద్రత, వివిద సమస్యలు ఎదుర్కోవడం గురించి, 30వ తేదీన ఆర్థికఅంశాల నిర్వహణ, పొదుపు గురించి, జూన్ 3వ తేదీ కౌమార బాలికల నాయకత్వం, సాధికారత గురించి, 6వతేదీన శారీర కవ్యా యామం, క్రీడలు, ఆటల ప్రాముఖ్యత గురించి, 10వతేదీన బ్యావివాహాల వలన కలిగెడి దుష్ప్రభావాలు, నివారణ గురించి అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. జూన్ 4వ తేదీన అందరూ తమ పరిధిలోని కిషోర బాలికల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని నాగేశ్వరమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి.వెంకటసుబ్బమ్మ, పి.అమృత, ఎం.లక్ష్మినరసమ్మ, ఐ.అంకమ్మ, కామేశ్వరి, డి.విజయలక్ష్మి, ఎస్.కవిత, జి.పద్మావతి, కిషోరబాలికలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిశోరవికాసం ప్రభుత్వ లక్ష్యం : సూపర్‌వైజర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కిశోరవికాసం ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను వేసవిలో ప్రత్యేక కార్యక్రమం రూపొందించిందని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని బిసికాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో రత్నమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో ప్రసంగించారు. కిశోరబాలికలు తీసుకోవాల్సిన ఆహారం, పాటించాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించి అంగన్ వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని కిశోరబాలికలకు తగిన అవగాహన కల్పించాలని రత్నమ్మ కోరారు. కిశోరవికాసం కార్యక్రమం మే2వతేదీ ప్రారంబించి జూన్10వతేదీ వరకు నిర్వహించాల్సి ఉందని, గ్రామాల్లో ఈ కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం గావించి కిశోరబాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని రత్నమ్మ అంగన్‌వాడీ కార్యకర్తల ను కోరారు. వేసవిశిక్షనా కార్యక్రమంగా ఈ కిశోరవికాసం కార్యక్రమంను ప్రభుత్వం రూపొందించిందన్నారు. మహిళాపోలీస్, ఏఎన్‌ఎం, వివోఏ తది తరుల సమస్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. తొలిరోజైన శుక్రవారం బాలికలు ఒకరినొకరు పరిచయం చేసుకోవడం, కార్యక్రమ లక్ష్యాలు వివరించడం జరిగిందని, ఈనెల6వతేదీ రుతుక్రమం, పరిశుభ్రత, లైంగికవిద్య పట్ల అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. 9వతేదీన పునరుత్పత్తిఆరోగ్యం, బాల్యవివాహాల వలన కలిగెడి దుష్ప్రభావాలు గురించి 13వ తేదీన బాలల హక్కులరక్షణ, పివోసిఎస్‌వో చట్టం గురించి, 16వ తేదీన కౌమారదశలో(కిశోరదశ) రక్త హీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 20వ తేదీన ఆడపిల్లల లింగవివక్ష, అసమానతలు గురించి, 23వతేదీన ఉన్నతవిద్య నైపుణ్యాలు,కెరీర్‌మార్గదర్శకత్వం గురించి, 27వతేదీన సైబర్‌నేరాలు, ఆన్‌లైన్‌భద్రత, వివిద సమస్యలు ఎదుర్కోవడం గురించి, 30వతేదీన ఆర్థికఅంశాల నిర్వహణ మరియు పొదుపు గురించి, జూన్ 3వ తేదీ కౌమారబాలికల నాయకత్వం, సాధికారత గురించి, 6వతేదీన శారీరకవ్యాయామం, క్రీడలు, ఆటల ప్రాముఖ్యత గురించి, 10వతేదీన బ్యావివాహాల వలన కలిగెడి దుష్ప్రభావాలు, నివారణ గురించి అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. జూన్ 4వ తేదీన అందరూ తమ పరిధిలోని కిషోరబాలికల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని రత్నమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జి.సుప్రజ, ఎంఎస్‌కె ఫర్జానా, ఆశాకార్యకర్తలు బి.లక్ష్మి, లక్ష్మి, కిషోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కార్యక్రమం విజయవంతం పట్ల పోలీస్ అధికారులకు సన్మానాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంకావడం పట్ల ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సజావుగా సాగేందుకు కృషిచేసిన పోలీస్ అధికారులను తెలుగుదేశం నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పర్యవేక్షణలో, స్థానిక డీఎస్పీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో సిఎం కార్యక్రమం బందోబస్తు గురించి స్థానిక సిఐ జి.గంగాధర్ నిరంతరం పర్యవేక్షిస్తూ బందోబస్తు ఏర్పాట్లు గావించారు. ఎస్‌ఐలు షేక్ జిలానీ, ఎస్.సాయిప్రసాద్, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించారు. దాంతో ఆత్మకూరు మున్సిపల్ పసరిధిలోని 23వ వార్డు నెల్లూరుపాళెం తెలుగుదేశం నాయకులు చెరుకూరు శివప్రసాద్‌నాయుడు, చెరుకూరు వెంకటేశ్వర్లునాయుడు, చెరుకూరు గిరిధర్‌నాయుడు, సి.హెచ్.రాజేంద్రలు సిఐ గంగాధర్, ఎస్‌ఐలు జిలాని, సాయిప్రసాద్‌లను పుష్పగుచ్ఛాలు, శాలువాలు, స్వీట్ ప్యాకెట్లతో ఘనంగా సన్మానించారు.

## శివాలయంలో ఉపనయనాల కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వ రాలయం (శివాలయం)లో శుక్రవారం శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకర జయంతి సందర్భంగా ఆత్మకూరు సీమ బ్రాహ్మణసేవాసంఘం ఆధ్వర్యం లో బ్రాహ్మణ వటువులకు ఉచితంగా పెద్దఎత్తున ఉపనయనాల కార్య క్రమం నిర్వహించారు. బ్రాహ్మణసేవాసంఘ అధ్యక్షులు, శివాలయం ప్రధాన అర్చకులు, రాష్ట్ర బ్రాహ్మణసమాఖ్య ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ మేళ్ళ చెరువు శివకుమార్‌శర్మ, కమిటి ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. శివయ్యస్వామి వేదమంత్రాలమధ్య, ఆశీర్వాదాల మధ్య వటువులకు ఉపనయనాలు చేశారు. సామూహిక బ్రాహ్మణ పండితులచే గణపతి, గాయత్రి, నవగ్రహ మహాయజ్ఞాలు, హొమాలు నిర్వహించారు. సందర్భంగా స్తానిక శ్రీభారతి సంగీత నృత్య విద్యాలయ నిర్వాహకురాలు కొండూరు అపర్ణాచక్రవర్తి ఆధ్వర్యంలో ఈ విద్యాలయ విద్యార్థుల కూచిపూడి నృత్యకళాప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమం లో పలువురు బ్రాహ్మణులు, అర్చకులు, వటువులు పాల్గొన్నారు.

## పొంగూరులో మర్రిపాడు ఎస్‌ఐ పూజలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామంలో శ్రీరామనవమి తిరునాళ్ల సందర్భంగా ఆ గ్రామ దేవాలయంలో మర్రిపాడు ఎస్‌ఐ శ్రీనివాసరావు శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించి తగు తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. గ్రామంలోని రామాలయానికి వచ్చినటువంటి ఎస్సైను గ్రామస్తులు ఆత్మీయంగా స్వాగతించి పూజలు జరిపించారు. అందుకు ఆయన గ్రామస్తులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొంగూరు వైస్ ప్రెసిడెంట్ ఏలూరు శివప్రసాద్, లాయర్ ఎల్వి రమణయ్య, ఏలూరు రామచంద్రయ్య, ఏలూరు రాంప్రసాద్, ముత్తినేని కొండయ్య, నల్లని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.